సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్
సోమవారం 15 ఏప్రిల్ 2024 | పేజీలు : 12



కందుకూరు : మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అండెకార్ కుమార్ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## జెండాలు పక్కనబెట్టి...

# ఏకమవుతున్న బీసీలు.!





### సోషల్ మీడియాలో మొదలైన కొత్త ట్రెండ్

- అవహేళనల నుంచి ఆత్మాభిమానం వైపు ఆలోచనలు
- చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం ఓట్లు 29.5 లక్షలు
- ఇందులో కేవలం బీసీల ఓట్లు 16.5 లక్షల పైచిలుకు
- సగం మంది ఓటేస్తే... జ్ఞానేశ్వర్ గెలుపును ఆపేదెవ్వరు.?
- పెత్తందారు పార్టీల ప్రతినిధులే కాదు...
- గల్లీ స్థాయి నాయకుల నోళ్ళ లేస్తున్నాయంటూ మండిపాటు
- ఇప్పుడు కాక ఇంకెప్పుడంటూ పోస్టులు
- రెండు జిల్లాలు, ఒక్కడే బీసీ అభ్యర్థి
- బీసీ ఉద్యమం ఊపందుకుంటే...
- కాసాని విజయం నల్లేరుపై నడకే.!

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) :** ఏ స్థాయిలో చూసినా... ఎప్పుడో చేసిన లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో బీసీల సంఖ్య 52 శాతం. మరోపక్క మిగిలిన అన్ని వర్గాలను ఏకం చేసి చూసినా... మెజార్టీ స్థానం బీసీలదే. కానీ లెక్కేసుకునేందుకు బీసీల నంతా ఒకే వర్గం కింద చూపించినా... అవసరాలను బట్టి అందులోని 39 ఉపకులాలను విభజించు, పాలించు అనే విధానాన్ని పాటిస్తూ... మెజార్టీ వర్గాన్ని చిన్నాభిన్నం చేసి రాజ్యమేలుతున్నాయి అగ్రవర్ణాలు. ఇది చాలదన్నట్లు... అసలు బీసీలకు పరిపాలన చేతకాదని అవహేళన చేస్తున్నాయి. ఈ తరహా అవమానాలు పెత్తందారు పార్టీల ప్రతినిధులే కాక ఇప్పుడు గల్లీ లీడర్ల వరకూ పాకిపోయింది. ఈ పరిణామాలతోనైనా మనం మారాలనే ట్రెండు సోషల్ మీడియాలో మొదలైంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలను విపరీతంగా ప్రభావితం చేస్తున్న సోషల్ మీడియాలో చేవెళ్ళలో బీసీ అభ్యర్థిని గెలిపించుకుందామనే ట్రెండ్ కార్యరూపం దాల్చితే... కాసాని విజయం కాదేమో అసాధ్యం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎప్పుడో ఒకప్పుడు, ఎలాగోలా బీసీ నినాదం ఓ ఉద్యమంలా సాగాలని, అది అన్ని బీసీ వర్గాలకు వ్యాప్తి చెందేలా చేయాలని చెందిన బీసీ విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు.

***వాడుకుంటూనే... అవహేళనలా.?***

సమాజంలోని అన్ని వర్గాలు ఒక ఎత్తు అయితే... ఒక్క బీసీ వర్గం మాత్రమే సగానికి మించి ఉంది. ఇది గమనించిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీలను ఓటు బ్యాంకు కింద వాడుకుంటున్నారు. ఆ వర్గంలోని ఉపకులాలలో చిచ్చులు పెట్టి విభజించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇలా తమకు కావాల్సిన అధికారాన్ని చేజిక్కించుకొని బీసీలను పావులుగా వాడుకుంటున్నారు. అంతా అయ్యాక బీసీ వర్గాలను తక్కువ చేసి మాట్లాడుతూ... వారి ఆత్మాభిమానాన్ని దెబ్బ తీసేలా అగ్రవర్ణాల నేతలు అవహేళనలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా గమనించి ఎక్కడికక్కడ అవకాశాలనుబట్టి ఎండాలు ఏవైనా... ఎజెండా మాత్రం మన బీసీ బిడ్డను గెలిపించుకోవడమే కావాలి అనే నినాదం సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతుంది.

***రెండు జిల్లాలు, ఒక్కడే అభ్యర్థి***

ఇదిలా ఉంటే... వాస్తవాన్ని గురించి చర్చిస్తే... వికారాబాద్ జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు, రంగారెడ్డి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెట్లు కలిసి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం. ఈ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లల్లో మొత్తం ఓటర్లు దాదాపు 29.5 లక్షల మంది ఉండగా... అందులో మిగతా 2లో

## అంబేద్కర్ ఆశయసాధనలకు

# అడుగులు వేద్దాం

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కన్న కలలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా, మీర్పేట్ చౌరస్తా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ కన్నా కళలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజకీ య సామాజిక విద్యావేత్త భారతరత్న అవార్డులు అందుకున్న గొప్ప మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి నాయకులు భూపేష్ గౌడ్ శ్రీనివాసగుప్త నాగరాజు మేకల యాదగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నాయకులు నరసింహ పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు

# పోరాడతాం



- పాలమూరు ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి
- ఉమ్మడి మండలం నుంచి 5వేల మెజారిటీ ఇస్తారని ఆశిస్తున్న

3లో

# అంబేద్కర్ యాదిలో...

- ఆయన చూపిన మార్గం మదిలో
- 133 జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంజిత్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) : ప్రతి ఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను స్మరించుకొని ఆయన చూపించిన మార్గంలో నడవాలని చేవెళ్ల తాజా మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఆయా యువజన సంఘాల సభ్యులు పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్‌ను దేశ ప్రజలు నిరంతరం స్మరించుకోవాలని, తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేశారని అలాంటి మహోన్నతమైన వ్యక్తి ప్రతి రోజు స్మరించుకోవాలని, దేశం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆలోచన విధానాలను పాటించాలని, ప్రతి పౌరుడు ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు మిగతా 3లో



## కాంగ్రెస్ మేనిఫెస్టో ఐదు సంవత్సరాలది

# బిజెపి మేనిఫెస్టో 40 సంవత్సరాలది ఇది మోడీ గ్యారెంటీ

- బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే నిరుపేదలకు పక్కా ఇల్లు దేశవ్యాప్తంగా ఉచిత విద్యుత్
- అంబేద్కర్ను అవమానించిన పార్టీ కాంగ్రెస్ అంబేద్కర్ ఆశయాలను నెరవేస్తున్న పార్టీ బిజెపి
- నిన్నటితో 370 గ్రామాలకు పైగా ఆశీర్వాదయాత్ర ముగిసింది
- ఆశీర్వాద యాత్ర మొత్తం 1600 కిలోమీటర్లు
- చేవెళ్ల నుండి పార్లమెంటుకు 1600 కిలోమీటర్ల దూరం మీరు ఆశీర్వదించారు నా గెలుపు ఖాయం
- చేవెళ్ల గడ్డపై బీజేపీ విజయం ఖాయం : కొండ విశ్వేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని అన్ని గ్రామాల్లో గత కొన్ని రోజులుగా బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజా ఆశీర్వాద యాత్ర పార్లమెంట్ పరిధిలోని సుమారు 370 గ్రామాల పైగా ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగి శనివారంతో ముగిసింది ఎక్కడ చూసినా ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మరథం పట్టారని కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు ఆదివారం చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు అనంతరం మండల పరిధిలోని హిమాయత్ నగర్ ఎక్స్ రోడ్లో గల విజయ్ ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో మొయినాబాద్ మండల గ్రామ కార్యకర్తల విస్తృాఎత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నిలబెడతాం .అంబేద్కర్ సిద్ధాంతాలకు బిజెపి పార్టీ కట్టుబడి ఉంటుంది. డాక్టర్ అంబేద్కరును దళితులను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

కానీ ఇప్పుడు బిజెపి పార్టీపై కాంగ్రెస్ పార్టీ కలబొల్లి మాటలు చెబుతుంది అన్నారు ప్రజలందరికీ తాను ఎంపీగా గెలిచిన వెంటనే ప్రజలందరి సమస్యను పరిష్కరిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలకు పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ పథకాలు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కెసిఆర్ తెలంగాణ ప్రజలను నిలువు నా మోసం చేశారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ విజయం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ కి దేశంలో రాజకీయంగా ఎదురులేదని ఆయన మూడోసారి ప్రధాని కావడం ఖాయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి ఇన్చార్జ్ కేఎస్ రత్నం మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, శ్రీరామ్నగర్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితరులు బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా భారతరత్న 133వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి - బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఆదర్శమూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : చేవెళ్ల - అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భరత్





మొయినాబాద్ మేజర్ న్యూస్ : మండలంలో ఏ గ్రామం చూసినా ఏ వాడ చూసినా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు గ్రామస్తులు యువకులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు అందులో భాగంగా హిమైత్ నగర్ చౌరస్తాలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ పాల్గొని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అప్ప రెడ్డి గూడ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు చేగురి నాగార్జున మాట్లాడుతూ...బడుగు బలహీనవర్గాల సంక్షేమ కోసం అభ్యున్నతి కోసం అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన మహా మనిషి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని చేగురి నాగార్జున అన్నారు మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని అప్పారెడ్డి గూడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చేగురి నాగార్జున ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మాజీ వార్డ్ మెంబర్ ఎర్ర గణేష్ మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ గొప్ప మానవతా వాది, ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు, మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి ,ఆర్థిక వేత్తగా పేరొందన్నారు. చట్టసభలలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లును కల్పించారన్నారు. కుల వివక్ష, అంటరానితన నిర్మూలనకు విశేష కృాఎషి చేశారన్నారు.డా అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగాన్ని భగవద్గీత,ఖురాన్, బైబిల్ పవిత్ర గ్రంధాలుగా భావిస్తున్నామన్నారు.డా బి ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడిచి ఆయన ఆశయ సాధనకు కృాఎషి చేయాలి అన్నారు.మారుమూల గ్రామీణ ప్రాంతంలో జన్మించిన డా బి ఆర్ అంబేద్కర్ దేశానికి దృాఎఢమైన రాజ్యాంగాన్ని అందించారన్నారుప్రపంచం మెచ్చిన మేధావి డా బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. దళితులు, బలహీన వర్గాలకు ఆనాడు అంబేద్కర్ అమలులోకి తెచ్చిన రిజర్వేషన్లతో ఎందరో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉన్నత పదవులు, ఉద్యోగాలలో లబ్ధిపొందుచున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో అప్పారెడ్డి గూడ గ్రామ బిఆర్ఎస్ నాయకులు చేగురి శ్రీనివాస్ ఎర్ర రవి కండిక శ్రీనివాస్ ఎర్ర శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వలికే వెంకటేశం వలికే పాండు దగ్గుల మానెప్ప బొగ్గుల రమేష్ కావలి సత్తయ్య అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఎర్ర సునీల్ చేగురి మహేష్ ఎర్ర బాలరాజ్ ఎర్ర శ్రీనివాస్ చేగురి కిషోర్ చేగురి శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## అయ్యప్ప టెంపుల్లో ఘనంగా ఎమ్మెల్యే పూజలు





నందిగామ, మేజర్న్యూస్ (ఏప్రిల్ 14): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయాన్ని ఆదివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్రెడ్డిలు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సంద ర్శిం చారు. ఈసందర్భంగా గురుస్వామి గిరిషన్నాయర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ లతో పాటు మహా గణపతి హోమం, 7 గంటలకు అయ్యప్పస్వామి వారికి పంచా మృత అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన తుమ్మల జ్యోతి, నర్సింహ్మల ఆధ్వ ర్యంలో నిర్వహించిన మహానైవేద్యం, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహ్మ, ఎంపిటిసిలు కుమార్గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నాయకులు బంటారం సుదర్శన్ గౌడ్, ఎదిరె శ్రీకాంత్, జంగిలి యాదయ్య, మాధారం పెద్ద నర్సింహ్మ , టైలర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జెండాలు పక్కనబెట్టి... ఏకమవుతున్న బీసీలు.!



***మొదటిపేజీ తరువాయి...*** 52 శాతం (16.5 లక్షలు) మంది ఓటర్లు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారనేది అతిశయోక్తి కాదు. ఇందులో రాజేంద్రనగర్, శేరి లింగంపల్లి నియోజకవర్గాలు ఏర్పడినప్పటి నుంచి బీసీ అభ్యర్థులే విజయం సాధిస్తుండడం ఇక్కడి ఓటు బ్యాంకు బీసీలకు అనుకూలం గా ఉందని చెప్పడానికి ఉదాహరణగా చెప్పొచ్చు. ఇక చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వ్ కావడానికి తోడు ఈ రెండు నియోజకవర్గాల్లోనూ బీసీల ప్రభావం గట్టిగా పనిచేస్తుంది. ఇక మహేశ్వరం, తాండూరు, పరిగి నియోజకవర్గాలలో ప్రస్తుతం జనరల్ కేటగిరీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులున్నా... ఫలితాన్ని ప్రభావితం చేసే స్థాయిలో బీసీ ఓటర్లు ఉన్నారు. కాగా ఇది యాదృశ్చికమో, లేక పరిస్థితుల ప్రభావమో... రెండు జాతీయ పార్టీలు తీసుకున్న నిర్ణయానికి భిన్నంగా ఆలోచించిన బీఆర్ఎస్ అధినేత చేవెళ్ల బరిలో బీసీ బిడ్డను బరిలో నిలిపింది. అందుకు తోడు అగ్రవర్గాల నాయకుల నుంచి వస్తున్న ఆవాక్కులూ, చెవాక్కులు బీసీ వర్గాల్లో కాక రేపుతున్నాయి. ఈ పరిణామాలన్నింటికీ సోషల్ మీడియాలో ప్రారంభమైన బీసీ నినాదం ఉధ్యమం తోడైతే కాసాని విజయాన్ని ఎవ్వరూ ఆపలేరనేది చర్చ జరుగుతోంది.

**చిత్త శుద్ధికి పావుశాతం తోడైతే చాలు**

ఇప్పుడు సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ కావచ్చు. అగ్రవర్ణాల నాయకులు, కార్యకర్తలు విసురుతున్న సవాళ్లకు కావచ్చు... చిత్తశుద్ధి కలిగిన బీసీ ఉపకులాలకు చెందిన సంఘాల నాయకులు, విద్యావంతులు, వేధావులు చిత్తశుద్ధితో బీసీ నినాదానికి తోడు నిలిస్తే... ఎన్ని అవంతరాలు ఎదురైనా ఓ బీసీ బిడ్డ విజయానికి నాంది పలికినట్లే... దీనికి తోడు నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని మొత్తం ఓటర్ల నుంచి కేవలం పావు (25 శాతం) శాతం మంది అండగా నిలిస్తే... చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ విజయంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమానికి నాంది పలుకుతుందనే పోస్టులో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి.

# అంబేద్కర్ యాదిలో...



**మొదటిపేజీ తరువాయి...** ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ భీం భరత్, సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, టీపీసీసీ క్యాంపెయిన్ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్‌కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యాదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

# లక్ష్మీదేవిపల్లి ప్రాజేక్టు పూర్తి చేసేందుకు పోరాడతాం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14 ) : ఉమ్మడి కొందుర్గు మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజేక్టు నిర్మాణానికి శాయశక్తుల కృషి చేస్తానని పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొందుర్గు మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్‌హాల్‌లో కొందుర్గు జిల్లేడు మండల ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చలివేంద్రంపల్లి రాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధులుగా షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ,మాజీ ఎమ్మెల్యేచౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, చల్లా వంశీచంద్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేడు నిలబడింది అంటే కారణం వీర్లపల్లి శంకరన్న అని అన్నారు. ఉమ్మడి కొందుర్గు మండలంలో శాసన సభ ఎన్నికలు ఆశించిన మెర ఓట్లు రాకపోయినప్పటికి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్దంగా ఉన్నారంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అదేవిదంగా కొందుర్గు మండలంలో ముఖ్యమైన సమస్యలు అయినటువంటి షాద్‌నగర్ నుంచి పరిగి రోడ్డు నాలుగులైన్ల వీస్తీర్ణ రామ్‌చెంద్రపూర్‌నుంచి రేగడి చిల్కమర్రి లాల్‌పహడ్ నుంచి చలివేంద్రంపల్లి వరకు చౌదరిగూడ నుంచి గాలిగూడ వరకు డబల్ రోడ్డు వరకు పనుల విషయంలో నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తామని ఎంపి అభ్యర్థి చల్లావంశీచంద్‌రెడ్డి అన్నారు. భజాపా అభ్యర్థి డికే అరుణ సిఎమ్ రేవంత్‌రెడ్డిపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే కబర్ధార్ అంటూ వారు సవాలు విసిరారు. బిఆర్ఎస్ పని పూర్తిగా అయి పోయిందని భజాపాను ఒకరిని ఇంటికి పంపిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రదానమంత్రి కావడం ఖాయం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పార్టీ కార్యకర్తలు పని చేయాడానికి 28 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తలు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయం అని అన్నారు. ఉత్తరాస్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజేపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మిథున్‌రెడ్డి, శ్యామ్ సుందరెడ్డి, దామోదర్‌రెడ్డి, శేఖర్, పురుషోత్తమ్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ఆంజనేయులు, షాదిక్, అంజిరెడ్డి, జాంగీర్, అశోక్‌రెడ్డి, మహేందర్ ఆంజనేయులు, మల్లేష్‌గౌడ్, ఫాహిల్‌మాన్, హమీద్, మాజి సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గోన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్
## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14 )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు అన్నారు. ఆమనగల్ పట్టణంలోఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేత గా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్పూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడనీ ఆయన కొనియాడారు. ఆమనగల్లులో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమనగల్ బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మానయ్య, కృాఎష్ణా నాయక్, మెకానిక్ బాబా, వస్పుల శ్రీ శైలం, కుమార్, దశరథం, శ్రీను, జగన్, ఖాదర్, కరీం, ఫరీద్, మహేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్, ప్రధాన కార్యదర్శి ఏనుముల రమేష్, ప్రచార కార్యదర్శి అబ్దుల్ హఫీజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేశ్, యువజన సంఘాల నాయకులు రమేష్, పవన్, యాదయ్య, మీసాల రమేష్, బాలు, రవి, దేవేందర్ . ప్రజా ప్రతినిధులు .అధికారులు . వివిధ యువజనసంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలో
## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) : శంషాబాద్ లో అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లలిత్, శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సులోచన, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బంగారం కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నర్కుడ ఎంపీటీసీ తొంట అశోక్, జగన్,శేఖర్, నర్సింగ్ రావు, రాజు ముదిరాజ్, యాదయ్య, గణేష్, శేఖర్, ఉత్సవ కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుడు అంబేద్కర్



- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఘనంగా షాద్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు
- ఘన నివాళులు అర్పించిన ఆయా పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ మహనీయుడని షాద్‌న గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్బంగా షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, రఘు నాయక్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, బాల్‌రాజ్‌గౌడ్, జమృద్‌ఖాన్, ఎంపీటీసీ కావలి శ్రీశైలం, బాదేపల్లి సిద్దార్థ, లింగారెడ్డి అశోక్, బుడ్డ నర్సింహా, ఎర్రోళ్ల జగన్, సాయిలు, జాంగరి రవి, జంగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శప్రాయుడు అంబేద్కర్...**

ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పట్టణంలోని ముఖ్యకూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. బాల్యంలోనే అంబేద్కర్ అనేక భాదలు, అవమానాలకు గురైై బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగతో నేడు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, రాంబల్ నాయక్, కౌన్సిలర్‌లు ఆలోనిపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్ రెడ్డి, కానుగు అంతయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో..**

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని పట్టణంలోని ముఖ్యకూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ స్పూర్తితో యువత దేశంతోపాటు తమ ప్రాంత ప్రగతికి కృషి చేయాలన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధియే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జర్పుల రాజునాయక్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్పూర్తితో ముందుకెళ్లాలి...**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ స్పూర్తితో ముందుకెళ్లాలని బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముఖ్య కూడలిలో బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఉద్యమించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయనను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ నాయకులు వెంక నోళ్ల వెంకటేశ్, బీజేపీ నాయకులు హరి భూషన్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, మనోహర్ రెడ్డి, వంశీ కృష్ణ, నర్సింలు, నరేష్ పాల్గొన్నారు.





# కందుకూరు కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు

- కొత్త పాతలతో సమన్వయలోపం
- పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదు
- ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గందరగోళం
- కేఎల్ఆర్ జోక్యంతో శాంతించిన నాయకులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): లోక్ సభ ఎన్నికలకు సిద్దమవుతున్న వేల కాంగ్రెస్ పార్టీల అసమ్మతి, వర్గ విభేదాలు బయటడుతున్నాయి. ఆదివారం కందుకూరు మండలం కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పాతకొత్త నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో గందరగోళం నెలకొంది. అధిష్టానం చేవేళ్ళ పార్లమెంట్‌ను సవాలుగా స్వీకరించి ఎలాగైనా గెలవాలని గట్టిపట్టుదలతో ఉంటే స్థానిక నాయకులు సమన్వయం లోపంతో గ్రూప్‌ల రాజకీయాలకు తెరలేపారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఎన్నికల ఇంచార్జీ వేం నరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేవేళ్ళ పార్లమెంట్ లోని మహేశ్వరం నియోజకవర్గం బూత్ ఇంచార్జీలను నియమించడంతో కందుకూరు మండల నాయకులను మీర్‌పేట్, సరూర్ నగర్ కార్పోరేషన్లకు, అక్కడి నాయకులను కందుకూరు మండలానికి ఇంచార్జీలు నియమించడంతో సీఎం రేవంత్‌రెడ్డి మాటలను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బేఖాతరు చేస్తున్నారని నాయకులు వేదికపైనే విమర్శలకు దిగారు. అప్పటికే నాయకులు గ్రూపులు ఏర్పడి ఎవరికి వారు వాదనలకు దిగి కొద్దిసేపు అలజడి ఏర్పడింది. ఇందతా పార్లమెంట్ ఇంచార్జీ నిజాముద్దీన్, ఇంచార్జీ కేఎల్ఆర్ చూస్తుండగానే నాయకులు మాటల యుద్ధం సృష్టించారు.

★జోక్యం చేసుకున్న కేఎల్ఆర్: అప్పటికే స్థానికులు విమర్శలతో విసుగు చెందిన కేఎల్ఆర్ జోక్యం చేసుకుని నాకు ఎవరు శత్రువులు కాదని అధిష్టానం ఆదేశాల మేరకే ఇంచార్జీలను నియమించామని కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపించుకోవ డమే అని తెలిపారు. మండలాన్ని నాలుగు క్లస్టర్‌లుగా ఏర్పాటు చేసుకుని ఇంచార్జీలు నియమించుకునే బాధ్యత సీనియర్ నాయకుల పైన ఉందని సూచించారు. 25 మంది ఓటర్లకు ఒక ఇంచార్జీ నియమించుకోవాలని కమిటీ పనితీరు భట్టి ఇందిరమ్మ కమిటీలలో ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.కొత్తపాత నాయకులతో పార్టీ పటిష్టం అవుతుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలను దృష్టితో ఉంచుకుని నాయకులు సమన్వయంతో పని చేస్తే జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ వశం చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ నాయకులు కలిసిమెలసి ఎంపీ రంజిత్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, ఎల్మటి అమరేందర్‌రెడ్డి, కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాజీ అధ్యక్షులు సబావత్ కృష్ణ నాయక్, మండల కోఆర్డీనేటర్ ఎండి అఫ్జల్ బేగ్, ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావ ణి, మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి పాండురంగారెడ్డి, నాయకులు రాణప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ, ఢిల్లీ శ్రీధర్, సులేమాన్, రాకేష్ గౌడ్, సరికొండ పాండు, భూపాల్‌రెడ్డి, నర్సింహ చారీ, మూల హన్మంత్‌రెడ్డి, వినోద్ చారీ, కవిత, స్వరూప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కష్టపడి పనిచేయాలి : ఎంపీ రంజిత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) ःకాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీ నాయకులకు అందుబాటులో ఉండేవిధంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు. 30రోజులు నాకోసం కష్టపడితే ఐదేళ్లు మీకోసం కష్టపడి పనిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, టీపీసీసీ క్యాంపెయిన్ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, కేసారం రమేష్‌గౌడ్, నాయకులు మల్లారెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మాణిక్యరెడ్డి, మద్దెల జంగయ్య తదితరులు ఉన్నారు.

## పెద్దతూప్రలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) : బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామము లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి లు అర్పించారు శంషాబాద్ మండలం ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్. ఈ కార్యక్రమములో మాజీ ఉప సర్పంచ్ బొగ్గుల లక్ష్మయ్య గౌడ్ – సెగు అశోక్, మాజి వార్డు సబ్యులు బి సురేష్ గౌడ్, ఎం రాములు – టి దాస్, పీఏసీఎస్ డైరెక్టర్ డి గౌతమ్ కుమార్, సీనియర్ నాయకులు డి అశోక్, బి అంజయ్య, గ్రామ అధ్యక్షుడు డి నరసింహ, అంకం కుమార్, డి శేఖర్, డి జంగయ్య, కొండా నరసింహ, ఎం చరణ్, ఎన్ కృష్ణ, ఎన్ శ్రీచరణ్, సి దాస్, ఎన్ చెన్నకేశవ్,ఎన్ మహేష్, ఎం రాములు, కె ప్రభాకర్, ఎన్. నర్సింహ, ఎన్ అశోక్, టి దాస్, బి నగేష్, టి బాలరాజ్, డి సాయిబాబా, కె తేజ, ఎన్ రవి, ఎన్ నరేందర్, కె సుమన్ మరియు పెద్దఎత్తున్న యువత, మహిళలు మరియు తధితరులు పాల్గోన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాణంతో జాతికి దిశానిర్దేశం చేసిన మేధావి అంబేద్కర్

**- ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): భారత రాజ్యాంగ నిర్మాణంతో జాతికి దిశానిర్దేశం చేసిన గొప్ప మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి అన్నారు. అన్నివర్గాలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ ముందుచూపుతో రూపొందించిన రాజ్యాంగంతో భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిడవిల్లుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా గ్రామాలు, తాండాల్లో ఆదివారం ప్రజలంతా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రాయన్‌పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గడుసు తానయ్య, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి హాజరై బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాణంతో పాటు బాల్యం నుండే అనేక అగచాట్ల మధ్య విద్యాభ్యాసం చేసి అట్టడుగువర్గాల ప్రజలకు ఆరాధ్యులుగా మారి భారత రత్న స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రాయన్‌పల్లి పంచాయతి కార్యదర్శి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గడుసు దాసు, గడుసు ఎర్రయ్య, పడాల తానయ్య, పడాల రాములు, బాలమ్మ, బాల్‌రాం, తిరుగుడు తానయ్య, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలు, తాండాల్లో అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి మండల మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జడల అంజయ్య, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్‌తో పాటు మాడ్గుల పంచాయతి కార్యదర్శి జంగయ్య, తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు రవీందర్‌రెడ్డి, పంచాయతి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## డిసిసి అధికార ప్రతినిధిచే రూ.15వేల విలువ గల వంటపాత్రల విరాళం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): కడ్తాల్ గ్రామపంచాయతి 12, 13 వార్డుల పరిధిలోని ప్రజల అవసరాలకు ఉపయోగపడే వంటపాత్రలను ఆదివారం స్థానిక ఎంపిటిసి సభ్యులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సుమారు 15వేల రూపాయల వ్యయంతో ఆయన వంటపాత్రలు కొనుగోలు చేసి ప్రజలకు అందజేసినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో ప్రజల అవసరాలను తీర్చడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య,నాయకులు కందికంటి యాదయ్యగౌడ్,మాజీ వార్డు సభ్యులు, నాయకులు, కాలనీవాసులు మంకి శ్రీను, వెంకటరమణ, తుప్పరి మహేశ్, శ్రీశైలం,ఎర్రోళ్ల శ్రీకాంత్, కొప్పు కృష్ణ, నాగార్జున, నర్సింహా, కాలె శ్రీను, పాపమ్మ, పద్మమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14) మండలంలోని సరస్వతిగూడ గ్రామ పంచాయతీలో ఆదివారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు సరస్వతి, సీసీ రాజబాబు, వీఏవో కావ్య ,మహిళ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14): భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని బాలాపూర్ గ్రామంలో ఎస్.సి.ఆర్.పి.ఎస్ షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ బాలాపూర్ శాఖ అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకతీతంగా ముఖ్య అతిథులు పాల్గొన్నారు. వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ చిగురింత నరసింహా రెడ్డి, కార్పొరేటర్లు వంగటి ప్రభాకర్ రెడ్డి , ఎర్ర మహేశ్వరి జైహింద్ , బి.ఆర్.ఎస్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగటి లక్ష్మి లక్ష్మణ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గుండోజు రఘునందన్ చారి , తులసి రామ్ , కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాల్ లింగం జంగయ్య , కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి , అంజా బాలరాజు , యాదగిరి , బిజెపి సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నవారు శ్రీనివాస్ రెడ్డి , కళ్లెం లక్ష్మారెడ్డి , కొంతం ప్రకాష్ రెడ్డి , పొన్నాల భార్గవ్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు రావుల మల్లేష్ , ఇకే సత్యనారాయణ , యువకులు కారగారి అరవింద్ , గడ్డం భాను తేజ , గడ్డం రవితేజ , కమల కుమార్ , గురువాణి నరేష్, ఎస్.సి. ఆర్.పి.ఎస్ సంఘం సభ్యులు గుండె రాఘవేంద్ర బాబు , దార్చా ఆనంద్ , కొప్పుల వినయ్ కుమార్ , దర్చా పెద్ద సత్యనారాయణ , దార్చ పవన్ కుమార్ , గుండె గణేష్ బాబు , ఎం.సి. శేఖర్ , మర్రి వేణుగోపాల్ , మర్రి మహేష్ కుమార్ , నాలిక శివకుమార్ , నాలుక సూర్య ప్రకాష్ , దార్చ రాంచందర్ , దార్చ నరేందర్ , నాలిక శేఖర్ , కొప్పుల వినయ్ కుమార్ , మరి సాయికుమార్ , మరి చిన్న సాయికుమార్ , దర్చాచిన్న సత్యనారాయణ , గుండె హరీష్ బాబు , యువకులు చందు, తనుష్ బాబు, విగ్నేష్ బాబు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి : అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (ఏప్రిల్ 14) ఃడాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ తెలిపారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశప్రజలు గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆలోచనలు, ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బాబా సాహెబ్ కృషి, పటుట్దలతో ఉన్నత చదువులను అభ్యసించి కేంద్ర ప్రభుత్వంలో తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. దేశ భవిష్యత్తుకు దశదిశానిర్ధేశించిన వ్యక్తి డా.బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ అంబేద్కర్ రచించిన రచనలు నేటికి భావితరాలకు ఆదర్శంగా ఉందన్నారు. భారతదేశానికి దిశానిర్ధేశం చేసేందుకు రాజ్యాంగ అవసరాన్ని ఆనాడే గుర్తించి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. మహానుభావుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జినిటిక్ ప్రొడక్ట్స్ చారిటబుల్ అసోసియేషన్ (జిని బ్లడ్ బ్యాంక్) సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరక్తదాన శిబిరానికి యువకులు పెద్ద ఎత్తున్న పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు బ్యాగరి రాములు, బురాన్ విఠలయ్య, శేఖర్, బ్యాగరి సత్తయ్య, మద్దెల జంగయ్య, తలారి శివకుమార్, బురాన్ సత్యానందం, సున్నపు రమేష్, బురాన్ పద్మారావు, మద్దెల చింటు,తలారి శ్రీను, బ్యాగరి రామకృష్ణ, బద్రి, గజ్జల యాదయ్య, బ్యాగరి ఆశోక్, అరుణ్, బురాన్ సురేష్, బ్యాగరి అజయ్, బురాన్ మహేశ్, మహేందర్, రవీందర్, నవీన్, మద్దెల యాదయ్య, మద్దెల గోపాల్, కుమార్, కరుణాకర్, రాఘవేందర్, బురాన్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





మహేశ్వరం , మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14):డా బీఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో, తుక్కుగూడ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో డా బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఅంబెద్కర్ జీవితాన్ని, ఆయన ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజం పట్ల వివక్ష, అసమానతలు లేని సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలనీ కోరుకుంటూ. అందరికి డా బిఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,ప్రవీణ్ , బీజె పి నాయకులు మహేశ్వరం ఎంపిటిసి పోతర్ల సుదర్శన్ యాదవ్ , మాధవ చారి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యాదిష్ , బిఆర్ ఎస్ నాయకులు రాజు నాయక్,చంద్రయ్య,రాజేష్ ,విధ పార్టీల నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 17న బుధవారం శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.ఉదయం 10:45 నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం,అనంతరం మధ్యాహ్నం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామ స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అదే రోజు సాయంత్రం శ్రీ సీతారామ స్వామి వారి శోభాయాత్ర నిర్వహిస్తామని శ్రీ అభయాంజనేయ దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా 2వ రోజు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,వ రావిుడి పల్లి రంగనాయకుల కాలనీలో శ్రీ సిద్ది రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రెండవ రోజు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం 6 గంటలకు నూతన యంత్ర విగ్రహములకు రుద్రాభిషేకం, మంటపదేవత పూజ,వాస్తు హోమం,దేవీ హోమం, ఆవాహిత సర్వ దేవత హోమం,ధాన్యాది వాస హోమం,ధాన్యాదివాసం మహా మంగళ హారతి కార్యక్రమాలు జరిగాయి.సాయంత్రం 5గంటలకు రుద్ర హోమం,మహా సుదర్శన హోమం,పుష్ప ఫలాదివాసము,శయ్యాదివాసము మంగళహారతి, మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు జరిగాయని ఆలయ నిర్వాహకులు 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ తెలియజేశారు.

## ఘనంగా అంబేద్కర్133వ జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః భారత బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ శిల్పి డా. బి. ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఎస్సి మోర్చా అధ్యక్షులు జి.వినోద్, డి.రాజేష్ ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్ మర్రిచెట్టు సర్కిల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా సెంట్రల్ జిల్లా హైదరాబాద్ ఇంచార్జి టి. అంజన్కుమార్, ఎస్ సి మోర్చా రాష్ట్ర నాయకులు పి.సత్యనారాయణ, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, కో అప్షన్ సభ్యులు జె.లక్ష్మీ, నాయకులు శంకర్సింగ్, నరసయ్యాచారి, శ్రీనివాస్రెడ్డి, బి. శివకుమార్, ఈ.నర్సింగరావు, వై. యాదయ్య, బి. శివ, వెంకటచారి, బాబు, అనితదేవి, ఓదేలు, దిలీప్కక్కడ, రమణయ్య, బీమ్రెడ్డి, శివరాంరెడ్డి, రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త, రాజకీయనేత, ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని, సామాజికంగా ఆర్థికంగా అందరిని సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపోందించిన డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్లోని ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్కుమార్, కౌన్సిలర్లు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, సినియర్ నాయకులు మహేష్రెడ్డి, నరే ష్, ముత్యాలు, ప్రభావతి, ఇందిర, చిరంజీవి, అర్జున్, అనిల్ ప్రవీన్కుమార్, సావిత్రి, శ్రీనివాస్ గౌడ్, రాజంత్, దేవందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కి ఘన నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడలో పరుశురాం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా అంబేద్కర్ 133వ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి పాల్గొని, వారు మాట్లాడారు.... భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన గొప్ప మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, మహేశ్వరం ఇన్చార్జి కేఎల్ఆర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చల్లా కవితా బాల్రెడ్డి, మిర్పేట్ కార్పొరేటర్ సిద్ధల మౌనిక శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, విజయ్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మన్యం సైదులు, రవి, నరసింహ, శ్రీకాంత్, యాదిరెడ్డి, ఓం ప్రకాష్, మల్లేష్, నాగరాజ్, కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషిని కొనియాడిన ఎమ్మెల్యే, టిపిసిసి సభ్యులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషిని కొనియాడారు. అంబేద్కర్ ఆశయసాధనలో భాగంగా అసమానతలు లేని నవ సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఫలాలు పేదల దరిచేరినప్పుడే అంబేద్కర్ కు అసలైన నివాళి అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో పథకాలు రూపొందించి అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమానాయక్, కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, చేగూరి వెంకటేష్, గురిగల్ల లక్ష్మయ్య,అశోక్, రామచందర్ నాయక్, రామకృష్ణ,, చందోజి, రాము నాయక్, కందికంటి యాదయ్య గౌడ్, ఇమ్రాన్ బాబా, రాయకంటి బిక్షపతి, రాజేందర్, మంకీ శ్రీను, మల్లేష్ గౌడ్, షాబుద్దీన్, తులసి రామ్ నాయక్, బాలరాజు, సత్యం, శంకర్ పాల్గొన్నారు.

# సంస్కరణకు ఆధ్యుడు అంబేద్కర్

### మామిడిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆధ్యుడని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ సుక్క శివకుమార్ కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాలు,దళితుల సంక్షేమం కోసం,పోరాడిన యోధుడని పేర్కొన్నారు.ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి గ్రామ ప్రజలు,దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జల్ పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



జల్ పల్లి,మేజర్ న్యూస్ (ఏప్రిల్14):ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు జల్ పల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి.అంబేద్కర్ జయంతి సందర్భంగా జల్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,స్థానిక 16 వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రవీందర్,నరసింహ,దేవేందర్, సత్యం,వినోద్,శ్రీనివాస్,మంద శ్రీనివాస్,సురేష్,స్వామి, నరసింహ, శ్రీనాథ్,గణేష్,దిలీప్ గౌడ్,నవీన్ గౌడ్,రియాజ్, నవాజ్,జల్ పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### దొడ్లపహాడ్‌లో ఘనంగా బాబా సాహెబ్ విగ్రహ ఆవిష్కరణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14): మాడ్గుల మండలం దొడ్లపాడు గ్రామంలో ఆదివారం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గౌని లాలయ్య గౌడ్, దొడ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ గజ్జె విజయనిరంజన్ గౌడ్, తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షులు గోవింద్ శ్రీధర్, మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, అంబేద్కర్‌వాది శ్రీనివాస్‌లు ముఖ్య అతిధులుగా హాజరై అంబేద్కర్ విగ్రహ దాత కంబాలపల్లి లక్ష్మయ్యను శాలువాలతో సత్కరించి విగ్రహావిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమానికి దొడ్లపాడు గ్రామస్తులతో పాటు అప్పారెడ్డిపల్లి, అవురుపల్లి, నల్లవారిపల్లి, నాగిళ్ల గ్రామాలకు చెందిన అంబేద్కర్‌వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు డప్పు రమేష్ కళాబృందం పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టియుడబ్లుజె (ఐజెయు) మండల కోశాధికారి చాట్ల యాదగిరి, అంబేద్కర్ వాదులు, నాయకులు పులికంటి శ్రీనివాస్, రమేష్, వరుణ్, శ్రీశాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి మోక్షం ఎప్పుడు



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా ఆయన విగ్రహానికి మోక్షం లేదా... అనిపిస్తుంది. శంషాబాద్ మండల పరిధిలోని నర్ఖూడ గ్రామ పంచాయతీ ముందు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఇప్పటికే సంవత్సరం గడుస్తున్నా... విగ్రహం ఎందుకు ప్రారంభానికి నోచుకోలేదు అని నర్ఖూడ గ్రామ ప్రజలు అంబేద్కర్ అభిమానులు అంటున్నారు. ఇది రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి అవమాన కరంగానే అనుకోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఏర్పాటు చేసిన వారు అంబేద్కర్ విగ్రహాని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆలూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) :చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామంలో భీమ్‌సేన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు జి.బాబు, వై.నర్సింలు, కవ్వగూడెం నర్సింలు, బి.విఠల్, పి.వెంకటేష్, పి.చంద్రశేఖర్, వక్త సూరన్న తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ మర్రిచెట్టు కూడలిలో విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పలువురు ముఖ్యఅతిదిగా విచ్చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు కార్యక్రమంలో పాల్గొన్న వారికి చిక్కటి మజ్జిగతో పాటు హల్దిరాం కట్టా మీటా తిను బండారం ప్యాకెట్లను పంచిపెట్టారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మన్‌రావు, ట్రస్టు కోశాధికారి దిలీప్ కక్కడ, సంఘ సభ్యులు మోహన్‌కుమార్, నారోత్తం సింగ్, ఆనంద్ విశ్వకర్మ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సమానత్వం రావాలి

### బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 14): అంబేద్కర్ ఆలోచనతో ఆచరించే, శిక్షణ ఇచ్చే సైనికులను తయారు చేసినప్పుడే దేశంలో సమానత్వం ప్రారంభమవుతుందని బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా తన నివాసంలోనే మహనీయుల చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. భారత దేశాన్ని యితర దేశాల నుండి కాపాడాలంటే భారత పౌరులకు శిక్షణను ఇచ్చి సైనికులు గా తయారు చేసినపుడే బడుగు బలహీన వర్గాలకు రక్షణ సాధ్యం అన్నారు. .అలాగే భారత దేశం లో పిడించబడుతున, అనిచివేయబడుతున్న, దాడులకు గురవుతున్న ప్రజలను రక్షించాలంటేఅంబేద్కర్ ఆలోచన తో ఆచరించే శిక్షణ ఇచ్చి సైనికులను తయారు చేసినపుడే మనదేశంలో సమానత్వం ప్రారంభమవుతుందినీ ఆయన అన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరూ మనం అంబేద్కర్ గారికిచ్చే జన్మదిన కానుక అని ఇబ్రాం శేఖర్ ఆకాంక్షించారు.

### సుమారు వందమంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): గుర్రం గూడలోని అరవింద నగర్ కాలనీ సీనియర్ కమలం, గులాబి నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ అరవింద్ నగర్ కాలనీకి చెందిన దాదాపు 100 మంది కమలం, గులాబీ నాయకులు, కార్యకర్తలు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్లో బిజెపి బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చేయడం సంతోషకరమైన విశేషం అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ, లలితా, రాధ, సునీత, ఝాన్సీ, పద్మ,,యాదమ్మ, రమాదేవి, బాలమణి, మల్లీశ్వరి, సైదుబీని, స్వరూప, వీరమణి, శిల్ప, గీత,అలివేల పూర్ణమ్మ సారిక లావణ్య శిరీష పార్టీ నేతలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డాన్స్ మాస్టర్ శేఖర్ ఆద్వర్యంలో మెడల్స్




మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః మ్యాచ్‌పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన బ్యాడ్మింటన్ సింగిల్స్ మరియు డబుల్స్ టోర్నమెంట్స్‌లో గెలుపొందిన చిన్నారులకు మహిళలకు ప్రముఖ డాన్స్ మాస్టర్ శేఖర్ ట్రోఫి మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ ఇంత పెద్ద బ్యాడ్మింటన్ అకాడెమీ మన మణికొండ అల్కాపూర్‌లో పెట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అండర్ 9 గర్ల్స్‌లో విన్నర్ సాన్వి లట్టాల మరియు రన్నర్‌గా రుత్వికకి, అండర్ 13గర్ల్స్ సింగల్స్ విభాగంలో విన్నర్‌గా లక్ష్య సంహత మరియు రన్నర్‌గా ప్రణతి గెలిచారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్‌పాయింట్ చైర్మన్ వేణు ముప్పాల, ప్రముఖ కెమెరామాన సాయి శ్రీరామ్, బాల్‌రెడ్డి, ప్రతీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 14): ప్రపంచ మేధావి, న్యాయ కోవిధులు, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133 జయంతి ఉత్సవాలను ఆదివారం కందుకూరు మండల కేంద్రం, గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కందుకూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు.

★ ప్రపంచ మేధావి, న్యాయకోవిదుడు, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 133 జయంతిని ఆకులమైలారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొరిగె కళమ్మరాజులు, అంబేద్కర్ సంఘం నాయకులు నోముల నర్సింహ, గండు సురేష్, గండు చంటి, మహేందర్, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

★కందుకూరు అంబేద్కర్ సంఘం యువకులు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీహరి, వరుణ్,ఈ. శ్రీకాంత్, డి.రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

★గుమ్మడవెల్లిలో అంబేద్కర్ 133 జయంతిని



ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గౌర ప్రభాకర్, మస్కు బాబు, ఎకుల మల్లేష్, మహేందర్, మస్కు మహేష్, శ్రీకాంత్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

★తిమ్మాపూర్‌లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంద యాదగిరి, డప్పు సురేష్, నల్ల కిషన్, మంద రవి, నల్ల శేఖర్, గానుగుపేట అశోక్, నందిగామ సురేందర్, ఉండేల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

★ వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మహనీయుని విగ్రహనికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈసందర్భంగా సీఐ మక్బుల జానీకి సన్మానం చేశారు. కార్యక్రమంలో కొమ్మగళ్ళ జంగయ్య, ఎంపీటీసీ సురేష్, బుడ్డోని నర్సింహ, కంద నర్సింహ, ఊటు జంగయ్య, అంజయ్య, ఆలేటి కృష్ణ, జి.కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

★ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన విగ్రహనికి పూలమాలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈసందర్భంగా







రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమరేందర్ ఆధ్వర్యంలో ఈ నెల 30 న జరిగే రాష్ట్ర స్థాయి ప్లీనరీ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అంజనేయులు, కో-కన్వీనర్ భాస్కర్, మండల నాయకులు మహిపాల్, దేవేందర్,ప్రశాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ★దాసర్లపల్లిలో మాజీ సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్, ఎంపీటీసీ తాండ్ర ఇందిరదేవేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

★కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, మండల మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి పాండురంగారెడ్డి, దెబ్బడగూడ అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం రాజ్యాంగం వల్లనే... అందెల శ్రీరాములు యాదవ్

### ★ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు అంబేద్కర్ తోనే



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు ప్రతి యువకుడు కృషి చేయాలని అంబేద్కర్ వల్లనే ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు మనకు వచ్చాయి అని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్, మీర్పేట్ కార్పొరేషన్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన ఉత్సవాలలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందేల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... రాజకీయ ఉద్యోగాలలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు వచ్చాయి అంటే రాజ్యాంగం రచించిన అంబేద్కర్ వల్లనేసాధ్యమైందని అన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం సామాజిక న్యాయం కోసం పాటుపడిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్, మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి పెండ్యాల నరసింహ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుండె నాగార్జున బాబు, జె.డి కుమార్ వెంకటేష్, గడ్డం జగన్, శ్రవణ్, గణేష్, కీసర గోవర్ధన్ రెడ్డి, గాజుల మధు,నవారు శ్రీనివాసరెడ్డి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంతం ప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి పొన్నాల భార్గవ్ రెడ్డి, మహిళా ంజుబజిజీడ అధ్యక్షురాలు లీలా రవి నాయక్, తిరుపతిరెడ్డి, రావుల మల్లేష్, అరవింద్,రాఘవేందర్, బీజేవైఎం మహిళా మోర్చా నాయకురాళ్ళూ పార్టీ కార్యకర్తలు కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జిల్లెల్గుడా, గాయత్రీ నగర్ మీర్పేట్ చౌరస్తాలలో అంబేద్కర్ జయంతి ఉత్సాహాలు జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దాసినికుడు అంబేద్కర్ మహనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారీ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, సరూర్నగర్ డివిజన్ సీనియర్ నాయకులు వీరా బాలకృష్ణ ధనరాజు గౌడ్, శంకర్, మాజీ జడ్పిటిసి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, రామచందర్, బాల్రెడ్డి, శ్రీశైలం, దాసరి బాబు, తీగల సాయినాథరెడ్డి, మంగ రవి గౌడ్, సిద్ధల బాలప్ప, పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురికి సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా పలువురికి షీల్డ్ ఇచ్చి శాలువాతో సత్కరించారు. మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డు డివిజన్ లో శ్రీ సాయి కృపా నగర్ కాలనీ కమ్యూనిటి హాల్ వద్ద గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా అదేవిధంగా స్థానిక కార్పొరేటర్‌తో పాటు మేకల యాదగిరి ఆధ్వర్యంలో పలువుర్ని సత్కరించారు. మీర్పేట్ మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులను, విద్యుత్ శాఖ, వీధిలైట్ల ఎలక్ట్రిషన్స్ మరియు నీటి సరఫరా విభాగాల కార్మికులను 16 మందిని వారి పనితనాలను గుర్తించి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, స్థానిక 16 వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మీర్పేట పోలీస్ స్టేషన్ సీఐ కాశీ విశ్వనాథ్ , ఎస్సై సుధాకర్, ఈ కార్యక్రమంలో మేకల యాదగిరి(కర్మన్ఘాట్ హనుమాన్ దేవస్థానం డైరెక్టర్) , కృష్ణ, శ్రీ సాయి కృపా నగర్ కాలనీ ,జయభారత్ నగర్ కాలనీ, తిరుమల నగర్ , సాయి సామ్రాట్ నగర్ , విజయపురి కాలనీ , పాష్ కాలనీ ఫేస్2, ఓల్డ్ పాష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### బడంగ్ పేట్‌లో బూతు స్థాయి కార్యకర్తల సమావేశం...పై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14):కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేలిమేటి అమరేందర్ రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించడానికి బడంగ్పేట్ లో ఆదివారం బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు బంగారు సత్యనారాయణ,కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి,రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి,బాలు నాయక్, ఎర్ర జైహింద్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు,బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,నవారు మల్లారెడ్డి, వెంకట్రెడ్డి,గట్టు బాలకృష్ణ, పందుల వెంకటేష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి,బాల్ లింగని జంగయ్య,సామ వరుణ్ రెడ్డి, భాస్కర్,వంగేటి మధుసూదన్ రెడ్డి,అచ్చన్న,శ్రీనివాస్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మంచిరేవుల ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని క్రాంతి ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

## కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి

**కార్పొరేటర్ లంకల నిఖిలా సంగారెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) : మహిళలు తమ కాళ్లపై నిలబడేందుకు కృషి చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ లంకల నిఖిలా సంగారెడ్డి సూచించారు. ఆదివారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా శిభిరాన్నిఆదివారం ఆమె ప్రారంభించారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు తమ వంతు ప్రోత్సాహంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణకు కావాల్సిన సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు సాయశక్తుల సహకరిస్తానని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్‌నెంబర్లు 9908212373, 9393553611, 7670957774 లలో సంప్రదించాలని కోరారు.

## భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి

**మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్.**



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 14): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలని తుర్కయంజాలు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని తమ నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అదేశాల మేరకు నేడు మన్నెగూడ బి.ఎం.ఆర్ సార్ధ కన్వెన్షన్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, డి.సి.సి అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజికవర్గం లోని రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల, మున్సిపల్, వార్డు,గ్రామ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్. యూ. ఐ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సేవాదళ్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రతి బూత్ నుండి విచ్చేసి సనాహక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐల్లయ్య, కౌన్సిలర్ కాకుమాను సునీల్, నాయకులు నారని శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## పట్నంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డీ రంగారెడ్డి తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, అధికారులు, అనధికారులు పాల్గొని పూలమాలవేసి ఘనంగా ఆదివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపాఎపెష్, జడ్పిటిసి భూపతి గల మహిపాల్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గండిపేట్ మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పిం చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్‌చంద్ర, మేనేజర్ మంజులత, జేఏఓ కృష్ణయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్స్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.







బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని 2 వ వార్డులో కార్పొరేటర్ ప్రతినిధి తలారి పాండు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అంబేద్కర్ జయం తిని పురస్కరించుకొని మాజీ మేయర్ బుర్ర మహేం దర్‌గౌడ్ కార్పొరేటర్ పద్మావతి పాప య్య యాదవ్‌తో కలిసి అంబే ద్కర్‌కు నివాళు లర్పించారు.





చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతరెడ్డి అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నివాళులర్పిస్తున్న దృశ్యం





అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ ఆధ్వర్యంలో దళిత సంక్షేమ భవనంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాడి పరిశ్రమల చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, శేఖర్, దేవదాసు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునపాఠశాలలో కాన్వకేషన్ డే




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 14): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగార్జున ఐఐటి ఒలింపియాడ్ స్కూల్లో శనివారం నాడు ఘనంగా కాన్వకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నల్ల గౌన్లు వేసుకొని విశేషంగా ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడారు.... చిన్నారులు పాఠశాల పట్ల మక్కువ పెరగడానికి తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఇండోర్ మరియు అవుట్డోర్ ప్లేగ్రౌండ్ తో పాటు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి చిన్నారులకు మానసికంగా వికాసంతో పాటు శారీరక వికాసానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నారుల గ్రహణ శక్తిని పెంపొందించడానికి ఆడియో విజువల్ తరగతి గదులు ఏర్పాటు చేసినట్లు విఠల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ ఇన్చార్జీలు దుర్గ, సంధ్య, ప్రశాంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన దీశాలి బాబా సాహెబ్ అంబేద్కర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్14):బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన దీశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు శ్రీరామ కాలనీ నాయకులు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బాబాసాహెబ్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ యువ నాయకులు యంజల అర్జున్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి దేశమంతా స్వేచ్ఛాయుల కోసం తపిస్తున్న స్వతంత్ర ఉద్యమ కాలంలో బడుగు,బలహీన వర్గాల సామాజిక, రాజకీయ హక్కుల కోసం నిరంతరం పోరాడిన ధీరుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు,సర్వ సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి సంధ్య, ఆర్ యాదగిరి,బాలరాజు, నవాపేట్ ఆంజనేయులు, డి శ్రీను,ఏ రేణుక,నర్సింలు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 14): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని వురస్కరించుకొని ఆదివారం తుర్కయంజాల్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐల్లయ్య, నారని శేఖర్ గౌడ్,జొన్నాడ సుదర్శన్ రెడ్డి, మేతరీ అనురాధ దర్శన్, చెవుల ధశరథ్ ,బచ్చిగళ్ళ రమేష్,డి. కిషన్, గుడ్ల అర్జున్, వద్దిగళ్ల బాబు, మేతరీ కుమార్, పట్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి
- రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం పక్కా
- పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్



ఎన్నికల ప్రచారంలో మిట్ట కోడూరు గ్రామంలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్ రెడ్డి.



ఎన్నికల ప్రచారానికి హాజరైన ప్రజలు.

పరిగి, మేజర్ న్యూస్(ఏప్రిల్ 14)ః కాంగ్రెస్‌తోనే అభివృద్ధిసాధ్యమవుతుందని,అందుకే కాంగ్రెస్ లో చేరానని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పరిగి మండలం మిట్టకోడూరు గ్రామములో ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చేవెళ్ల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అయితేనే ప్రజలకు న్యాయం చేకూరుతుందనే నమ్మకం తో కాంగ్రెస్ పార్టీ లో చేరాన్నారు. సీఎం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృధి సాధ్యం అవుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీ లో చేరానని మీరు అందరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా 6 హామీలు నెరవేరుస్తుందని తెలిపారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తూన్నాడని గతంలో ఎంపీగా ఉండి ఏమి అభివృధి చేశావని కొండాను ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావు అని ప్రశ్నించారు. అపాయింట్మెంట్ లేకుండా ప్రజల ను కలవని బీజేపీ అభ్యర్థికి రిటైమెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో మంత్రి పదవి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... నిన్న చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ మీటింగ్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ రంజిత్ రెడ్డి పలు పార్టీలు మారరాని విమర్శించారని అదే కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం ప్రారంభించి టిడిపి నుండి టీఆర్ఎస్ పార్టీ పెట్టిన కేసీఆర్ మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా కాసాని జ్ఞానేశ్వర్ ఎన్ని పార్టీలు మారి ఇప్పుడు మీ అభ్యర్థి అయ్యాడో మీరే చెప్పాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను కట్టకుండా అన్యాయం చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని కి సాగునీరు ఇయ్యకుండా ఎడారి ప్రాంతంగా మార్చిన ఘనత కేసీఆర్ దే అని మండిపడ్డారు. తట్టుడు మట్టి కూడా వేయకుండా ప్రాజెక్టులు కట్టకుండా ఈరోజు కాంగ్రెస్ ను విమర్శించడం తగదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఖచ్చితంగా ప్రాజెక్టులు నిర్మించి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తి చేసి రాబోయే ఎన్నికల్లో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించి చూపెడతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- వికారాబాద్‌లోని రైల్వే స్టేషన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి,పక్కన ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్14)ఃభారత రత్న , రాజ్యంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ,ప్రతి ఒక్కనూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా జిల్లాలో కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రపంచంలోనే ఉతమమైన రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించిన గొప్ప మహానీయుడని , వారి యొక్క జీవితం మనకందరికీ స్ఫూర్తి ధాయకమన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను స్ఫూర్తి గా తీసుకొని వారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ సేవా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సి సంక్షేమ అభివృధి అధికారి మల్లేశం, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్ , ఇడి ఎస్సీ కార్పొరేషన్ బాబు మోజెస్, ఏ ఎస్ డబ్ల్యూ ఉమాపతి ,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణంలో ఘనంగా జరుపుకున్న అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ కు పుష్పాంజలి ఘటించిన నేతలు



అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

తాండూరు,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 14)ఃతాండూరు పట్టణంలో ఆదివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అలాగే పాత తాండూరులోని అంబేద్కర్ పార్క్ లో ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పలువురు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వివిధ కార్యాలయాల తోపాటు పలు చోట్ల అంబేద్కర్ ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత తాండూరులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని అంబేద్కర్ అందరివాడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు,కౌన్సిలర్లు:సోమశేకర్,నీరజబాల్ రెడ్డి,ప్రభాకర్ గౌడ్,సీపీఐ పార్టీ నేత శ్రీనివాస్,నేతలు:డాక్టర్ సంపత్ కుమార్,అబీబ్ లాలా,సంతోష్,ఆనంద్,రాములు తోపాటు దళిత సంఘాల నేతలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# న్యూ అంబేద్కర్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నిక

- అధ్యక్షులుగా దూడల విష్ణు గౌడ్,ప్రధాన కార్యదర్శిగా పాము నాగరాజు



నూతన అధ్యక్ష,కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

మేడిపల్లి, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 14)ఃబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ న్యూ అంబేద్కర్ నగర్ నూతన సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కాలనీ ఎన్నికల అధికారులు తెలిపారు. కాలనీవాసుల సూచన సలహాల మేరకే కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అధ్యక్షులుగా దూడల విష్ణు గౌడ్,ప్రధాన కార్యదర్శిగా పాము నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్ష,కార్యదర్శులను కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం అధ్యక్షులు దూడల విష్ణు గౌడ్ మాట్లాడుతూ.... ఏకగ్రీవంగా కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ కాలనీ సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కమిటీ ముఖ్య సలహాదారులుగా ఎండి అఫ్జల్ ,గొడిశాల శ్రీనివాస్ గౌడ్ ,ఆదిమూలం కరుణాకర్,గోదా మల్లేష్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ పోలోజు యాదగిరి చారి, కోశాధికారిగా దేశపాక నరసింహ,కార్యవర్గ సభ్యులు వంగల నరసింహ,ధర్మపురి అరవింద్,లక్కాకుల ప్రభాకర్,బాబురావు,ఖమ్మం పార్టీ అశోక్,కాలనీవాసులు అంబాల మచ్చ గిరి గౌడ్ ,నరేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లాపూర్ గ్రామంలో ఘనంగా డా. బీ ఆర్ అంబేద్కర్ 133వ జయంతి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14)ః మండలం లోని చెల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా.బీ ఆర్ అంబేద్కర్ 133వ జయంతి



నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ చిత్ర పాఠానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు కొందరి వాడు కాదు అని అన్నారు. ఆయన ఈ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు అంబేద్కర్ రాసిన రాజగ్యం ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు బడుగు బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడానికొనియాడారు . ఈ కార్యక్రమం లో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ రైతు సమాన్వయ జిల్లా మెంబెర్ మల్లేష్, మాజీ సర్పంచ్ శరణయ్య, మాజీ సర్పంచ్ కిష్టమ్మా, బాల్ రాజ్ ,లింగప్ప, మాజీ జడ్పీటీసీ వెంకటమ్మా, పకిరప్ప, కే శ్యామ్మప్ప ,యూ నర్సింలు, కే నరేష్, యు దేవేందర్, ఆర్ మహేష్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్ సుంకరి శ్రీనివాస్, దౌల్తాబాద్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్, ఎం. రాఘవేందర్, గుమ్మి రాములు, మాల వెంకటప్ప, గుండప్ప, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.చెల్లాపూర్ గ్రామంలో ఘనంగా డా. బీ ఆర్ అంబేద్కర్ 133వ జయంతి

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 14)ఃరానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్ ,

మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డిలతో కలిసి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పార్టీ కోసం పని చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు వారు తెలిపారు.

# అణగారిన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్

● ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



కొడంగల్‌లో అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రపంచంలోని మరే ఇతర రాజ్యాంగము సరి తూగదని వక్తలు కొనియాడారు. ఆదివారం కొడంగల్‌లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. స్వయం శక్తితో ఎదిగిన మహనీయుడని, మానవత్వాన్ని పెంపొందించడంపై, కుల రహిత సమాజ నిర్మాణంపై ఆయన చేసిన ఎనలేని కృషి కీర్తించదగిందన్నారు. అనంతరం ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు తదితరులు మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా బడుగు బలహీన వర్గాలకు విద్య యొక్క ఉన్నతిని తెలియజేస్తూ విద్యను ఓ ఆయుధంగా ఉపయోగించుకొని ఎదిగేందుకు వారికి అంబేద్కర్ బాటలు వేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ కె.శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, జీ.రాము, రమేశ్, వెంకటేశం, కృష్ణంరాజు, సాయి, దస్తప్ప, వెంకటయ్య, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు అంబేద్కర్

● తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
● కోట్‌పల్లిలో ఘనంగా జయంతి వేడుకలు



అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

కోట్‌పల్లి, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 14): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం కోట్ పల్లి మండల కేంద్రంలో ని ఆయా గ్రామాల్లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కోట్ పల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికి సమాన హక్కులు పొందుతున్నారని అన్నారు. దేశానికి అంబేద్కర్ ఆదర్శప్రాయుడుగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అన్నారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మాజీ జెడ్పిటిసి అంజయ్య, మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, యువ నాయకులు దినేష్ కుమార్, వక్త రఘువీర్ బీమ్ సైనిక్, గడ్డం అనిల్, భరత్ కుమార్, రాజు, సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



పెద్దనందిగామలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామంలో దళిత శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నిర్వహించారు.

సబ్బండ వర్గాలకు రిజర్వేషన్‌లు కల్పించి, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగం చంద్రప్ప, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ.హకీం, ఎండీ.ఆరీఫ్, భీమప్ప, మదరప్ప, కృష్ణ, వెంకటయ్య, సత్యనారాయణరెడ్డి, సీత్యానాయక్, పంచాయతీ కార్యదర్శి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# లాల్ సింగ్ తండాలో గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

● పాల్గొన్న గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



నివాళులు అర్పిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14):కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండాలో గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ కార్యాలయం ఎదుట గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశం యొక్క దిక్సూచి ఆయన అంబేద్కర్ జయంతిని జరుపుకోవాలని ప్రతి భారతీయుడి హక్కు కులమత బేధాలు లేకుండా సమానత్వం కోసం ఓటు అనే ఆయుధాన్ని సమానంగా కల్పించిన మహా మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన సతీమణి రమాబాయి అంబేద్కర్ అతనికి తోడుగా ఉంటూ ఆయనను ముందు నడిపింది అలాంటి గొప్ప స్త్రీ గురించి కూడా మహిళలు తెలుసుకోవాలి ఇప్పుడు నా సమ సమాజంలో అంబేద్కర్ ఆలోచన విధానాలు ప్రతి ఒక్కరికి కలగాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, గురు శ్రీను బ్రేక్స్ ఇండస్ట్రీస్ సూపర్వైజర్ యశ్వంత్ బలేరావ్, అంకుష్, దినేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వమే అంబేద్కర్ జీవిత సూత్రాలు



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 14) : స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా అంటరానితనానికి వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్, సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ కార్యాలయం అవరణలో, వార్డు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, కుల, మత రహిత ఆధునిక భారతతేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు ఆయన చేసిన పోరాటం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, నాయకులు, టౌన్‌షిప్ వాసులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

● వికారాబాద్ రైల్వే స్టేషన్ దగ్గరలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన స్పీకర్



వికారాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్14):వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చేసిన సేవల గురించి కొనియడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహనీయుల ఉత్సవ సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి

● డిఆర్వో హరిప్రియ

మేడ్చల్‌జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,14):భారత రాజ్యాంగ నిర్మాత



డా.బీఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అని మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ అన్నారు.భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ప్రజావాణి హాల్ లో హరిప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి,

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంస్థ అధికారి బాలాజీ, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి బలరాం,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత ఆలయ వార్షికోత్సవం

- అన్నదాతను సన్మానించి ఆలయ కమిటీ సభ్యులు...



ఆలయంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళల



ఆలయంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

పరిగి,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః పరిగి పట్టణంలో కొలువుదీరిన శ్రీ వాసవి మాత ఆలయ 7వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పరిగి ఆర్యవైశ్య సంఘం మరియు మహిళాసంఘం ఆధ్వర్యంతో వార్షికోత్సవమును నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 8-30 అభిషేకము , ఉదయం 10.30 గంటలకు హోమము , మధ్యాహ్నం 12.30 గంటలకు కుంకుమార్చన, పల్లకీసేన' అనంతరం భోజన కార్యక్రమంతో వార్షికోత్సవం ముగించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అన్నదానం ఏర్పాటుచేసిన అరవింద్ కుమార్, గాయత్రీలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని సమాజంలో మరింత సేవా చేసే భాగ్యం కలగాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అద్యక్షులు పోలిశెట్టి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి వేముల కిరణ్ కుమార్, సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు అంబేద్కర్ - చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 14) : కొందరివాడు కాకుండా అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించి ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహేబ్ అంబేద్కర్ అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీలలో డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిరుపేదరికంలో జన్మించి నేడు ప్రపంచ దేశాలు కీర్తించే విధంగా ఎదగడం ఈ దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రపంచ దేశాలు ఘనంగా జరుపుకుంటున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు కల్పించిన మహాను బావుడని కొనియాడారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, భైరా ఐలయ్య, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గాంధారి లక్ష్మీనారాయణ, కే.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, సగ్గు శివ కుమార్, కొమ్ముల ప్రశాంత్, గాంధారి అశోక్, నవిన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా శైవ సమాజం మండల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా నాగభూషణం
- ఉపాధ్యక్షులు,దూది వీరప్ప, జాకా ప్రవీణ్
- యువజన అధ్యక్షుడిగా రాకేష్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14)ః దౌల్తాబాద్ మండల వీరశైవ సమాజం నూతన మండల కమిటీ, యువజన కమిటీ లను ఆదివారం రోజు దౌల్తాబాద్ మండలంలోని గుండెపల్లి వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వీరశైవ సమాజ కమిటీ లను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవులందరి సమక్షంలో వీరశైవ సమాజం మండల గౌరవ అధ్యక్షుడిగా జంగం వీరన్న దౌల్తాబాద్ ను , అధ్యక్షుడిగా మునగల నాగభూషణం సాల్లింపూర్ ను , ఉప అధ్యక్షులు, దూది వీరప్ప, జక ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి వీరేందర్, కోశాధికారి దేవేందర్ యువజన గౌరవ అధ్యక్షుడిగా జంగం శాంత్ కుమార్,అధ్యక్షుడి గా రాకేష్ అల్లాపూర్, ఉప అధ్యక్షులు, వీరేష్, నవీన్,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండల వీరశైవ సమాజ నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని వీరశైవ సమాజానికి సంబంధించిన ప్రతి ఒకరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు తమ సమాజం ఉందని సమాజం నుండి వీర శైవ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి పరిష్కరిస్తామన్నారు. సమాజంలోనూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని సమానత్వంగా చూసుకొని సమాజం పట్ల ప్రతి ఒక్కరికి సహాయశక్తులుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల సమాజం సభ్యులు కోడంగల్ మండల సమాజం సభ్యులు దౌల్తాబాద్ మండల సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- అధ్యాత్మికవేత్తలు

పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ఃఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పట్లోళ్ల వెంకట్రామిరెడ్డి,గురుస్వాములు ఈశ్వరయ్య,పారిశ్రామిక వేత్త బొలుసని శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పట్లోళ్ల సౌమ్య వెంకట్రామిరెడ్డి అన్నారు.

ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో విషు పండుగ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పూజారి సంతోష్ కుమార్ చేతులమీదుగా కోమటి శ్రావణ్ కుమార్ అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు మండల కేంద్రానికి చెందిన కోమటి శ్రావణ్ కుమార్ మరియు కొడంగల్ కు చెందిన చల్ల మనోహర్ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు, నీరటి నారాయణ,కాంగారి ఆంజనేయులు, బండిని అంజి,కె.చందు,మోర



శ్రీనివాస్,జి.గణేష్,మర్కంటి.నర్సింహా రెడ్డి,రామకృష్ణ రెడ్డి, రాకేష్,చంద్రకాంత్, రమేష్,మోత్కూరు చెన్నయ్య,అయ్యప్ప సేవా సమితి సభ్యులు,భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- యువత ఆయన అడుగుజాడలో నడవాలి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14)ః భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించగా గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, రాజప్ప గౌడ్, రాజు పటేల్, శకుంతల పాల్గొనగా ముఖ్య అతిథులుగా కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాల సంక్షే మం కోసం రచించిన వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారుఅంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శకుంతల, బసంత్ రెడ్డి, ప్రశాంత్ దేశ్ పాండే, నడిమింటి వెంకటేష్ మ్యాతరి వెంకటేష్, నడిమింటి శివ కుమార్, శ్రీకాంత్ మ్యాతరి, మ్యాతరి హరి కుమార్, ప్రశాంత్, శ్రీనివాస్, పోలీస్ బృందం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# బొంపల్లి గ్రామములో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 14)ః భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని బొంపల్లి గ్రామంలో అంబెద్కర్ చౌరస్తా కాడా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్ ,యంఆర్‌పిఎస్ నాయకుడు అప్పగాళ్ల రమేష్ మాట్లాడుతూ భారత సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికి ఆదర్శనీయం అనీ.భారతదేశంలోభిన్నత్వంలో ఏకత్వం: సామరస్య సమాజం కోసం డాక్టర్ అంబేద్కర్ కలలు కన్నాడని, ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు అంబెద్కర్ సూచించారు అనీ,అంబెద్కర్ ఒక మతానికి సంబంధించిన వారు కాదని, అంబేద్కర్ అందరి వారని,భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు అని ,కులం పునాదుల మీద మీరు ఏమీ సాధించలేరు ఒక జాతిని నిర్మించలేరు అని, భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సికిందర్,మహమ్మద్, కోళ్ల హన్మయ్య, బుక్క పాషా, మొయిన్, అంబేద్కర్ సంఘం నాయకులు కె. ప్రభాకర్,యు.యాదయ్య, కోళ్ల రమేష్,ఐ కృష్ణయ్యా,డి వెంకటేష్,కె శ్రీకాంత్,గ్రామస్థులు శేఖర్, రాము ,రమేష్, బషీర్, హైమద్, ముబెర్, ఆంజనేయులు, లోకేష్, సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 14)ః దోమ మండలపరిధిలో ని రాకొండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వార్త్య రాములు శనివారం మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా మృతుడి కుటుంబానికి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో మణికంఠ,బండి రమేష్,బండి శ్రీను, వెంకటయ్య,మంగ్య నాయక్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి జోరుగా చేరికలు

● సీఎం సమక్షంలో కాంగ్రెస్ చేరిన బండి శ్రీనివాస్ గౌడ్



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న బండి శ్రీనివాస్ గౌడ్



సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న బండి శ్రీనివాస్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): కాంగ్రెస్ పార్టీలోకి రోజు రోజుకీ చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రజా సేవకుడు బండి శ్రీనివాస్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీర్జాదిగూడకు చెందిన బండి శ్రీనివాస్ గౌడ్ గతంలో బీఆర్ఎస్ పార్టీ తరపున కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో నిలిచినా కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడైన ఆయన పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిల అధ్వర్యంలో కాంగ్రెస్ హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి పొందుపరిచిన గ్యారంటీలు అమలు పరచడంతో ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాదిస్తోందని, అవినీతి రహిత,ఆదర్శ పాలనతో పురోగతి సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపులో తన వంతు పాత్ర నిర్వర్తిస్తానని తెలిపారు.

కాంగ్రెస్ లో చేరిన మేడిపల్లి ధరణీ కాలనీ వాసులు...

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి ధరణీ కాలనీ కి చెందిన పలువురు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గెలుపుకోసం పార్టీ శ్రేణులు కష్టపడాలని పిలుపునిచ్చారు.. పార్టీలో చేరినవారు కాలనీ అధ్యక్షుడు మంచాల ప్రకాష్, ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు శేఖర్ గౌడ్, రాజుగౌడ్, రవిగౌడ్, చంద్రశేఖర్, యాదవ రెడ్డి, గోపిరెడ్డి. కృష్ణారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాజిరెడ్డి, రామాంజనేయులు, యాదగిరి, గుగులొత్ రమేష్ నాయక్ తదితరులు పార్టీ కండువా కప్పుకున్నారు.

## వీరసేవ (లింగాయత్) సమాజం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఘన సన్మానం

● బిజెపిని నమ్మకండి.. ఎంపీ గా రంజిత్ రెడ్డి ని గెలిపిద్దాం

● తాండూర్ అభివృద్ధి చేసే బాధ్యత నాదిః ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14): వీర సేవ లింగాయత్ సమాజం సమాజానికి ఆదర్శంగా కొనసాగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం వీర సమాజం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డికి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరసేవ సమాజం కు కావలసిన సహాయక సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని పేర్కొన్నారు . బిజెపి ప్రభుత్వం పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదు సమాజంలో ఉన్న అన్ని మతాలకు, కలుపుకొని పోయే ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.తాండూరు నియోజకవర్గ ప్రజలు నన్ను ఏ విధంగా ఆదరించి గెలిపించారు చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి గారిని ఆ విధంగానే గెలిపించాలని కోరారు వీరసేవ సమాజం ఎలక్షన్ కూడా అయిన వెంబడి 20 లక్షల రూపాయలు నా ఎమ్మెల్యే నిధుల నుండి అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,రాజు కుమార్ ఎంపీటీసీ కరణ్ కోట్ కర్ణం పురుషోత్తమరావు, వాలి శాంతి కుమార్, మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ,కౌన్సిలర్ సోమశేఖర్, లింగదలి రవి, బాల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, కర్ణం పురుషోత్తమరావు భద్రయ్య,వీర సేవ సమాజం అధ్యక్షులు ఆర్ బసవరాజ్ , ఉపాధ్యక్షులు లింగదొల్లి రవి,కోశాధికారి వాలి శ్రావణ్, కుమార్, మహేష్, కౌన్సిలర్ లలిత, వీర సేవా సమాజం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

● పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14): రాజ్యాంగ రూపకల్పన చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికే గొప్ప ఆదర్శప్రాయుడని, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ అంబేద్కర్ కృషి ఫలితంగానే కుల, మత, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా సమాన హక్కులు కల్పించబడ్డాయని పీర్జాదిగూడ నగర మేయర్ అన్నారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం జయంతి వేడుకలు నిర్వహించారు. మేడిపల్లి భగత్ సింగ్ నగర్ బస్తీలో జరిగిన వేడుకలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, బడుగు, బలహీన వర్గాల, దళితుల ఆశాజ్యోతిగా, ఆర్థిక నిపుణుడిగా, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలియైన అంబేద్కర్ సేవలు అసామాన్యమైవని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు.భారతదేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం ఈనాడు మన దేశం నడుస్తోందని తెలిపారు. అంబేద్కర్ కేవలం దళితులకు, రిజర్వేషన్ల కోసం కృషి చేసిన వ్యక్తి కాదని, అడ, మగ అనే తారతమ్యం లేకుండా అందరినీ సమానంగా చూడాలని, సమాన వేతనాలు ఇవ్వాలని,అందరి హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దొంతరి హరి శంకర్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డి, మద్ది యుగంధర్ రెడ్డి, నాయకులు బండి సతీష్ గౌడ్,లేతాకుల రఘుపతి రెడ్డి, బోడుపట్ల మోహన్ రెడ్డి, తవిటి ప్రశాంత్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేద్దాం



జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకుల

దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14): భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు హెచ్.సత్తయ్య అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా నేడు దోమ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ఎహ్.సత్యయ్య, పి.రఘురామ్ మాట్లాడుతూ... సమాజంలో అత్యున్నత స్థానాలకు ఎదగాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ప్రతి ఒక్కరూ చదువు విజ్ఞానంపై దృష్టి పెట్టాలని తెలిపారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిమునకులంలో జన్మించినప్పటికీ అత్యున్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా ఎదిగారని ఐక్యరాజ్యసమితి సహితం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జరుపుతున్నాయంటే ఎంతటి మహానుభావుడు అర్థం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశంలో ప్రజలందరూ సమానమేనని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు పేదల కోసం అనేక హక్కులను ఇచ్చినటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని పెట్టుబడిదారులు దేశ సంపదను దోపిడీ చేస్తున్నారని ఎన్ని చట్టాలు వచ్చినా తప్పించుకొని తమకు అనుకూలమైన విధానాలు తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. నేటికీ అసమానతలు కొనసాగుతున్నాయని అసమానతలు లేని సమాజం కొరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సి ఎచ్, సత్తయ్య, హారిజన్ నర్సింలు ఎండీ .గౌస్ యాదయ్య , ప్రభు , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొంపల్లి గ్రామంలో డా.బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14): భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ని పురస్కరించుకొని బొంపల్లి గ్రామంలో మహనీయుని విగ్రహానికి నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత రామన్న మాదిగ, బొంపల్లి ఎంపీటీసీ ఆర్. రాములు మాట్లాడుతూ... భారత సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికి ఆదర్శనీయం అని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వర్ధిల్లింది అంటే అది కేవలం అంబేద్కర్ కృషి ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఎంకెపల్లి వెంకటయ్య, కోళ్ల హన్మయ్య, ఆర్ . జంగయ్య, మైనార్టీ నాయకులు మొయిన్, షేర్ ఖాన్, అంబేద్కర్ సంఘం నాయకులు టి . శ్రీనివాస్, ఏ .మల్లేష్, ఏ .వెంకటయ్య, ప్రవీణ్ యాదవ్, లోకేష్ యాదవ్, ఏ . అశోక్, మహేష్ లక్కీ, తదితరులు గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీస్‌లు



వాహనాలను తనిఖీలు చేస్తున్న పోలీసులు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 14): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతాపూర్ చౌరస్తాలో విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ ఎస్ఐ విట్టల్ రెడ్డి ఆధ్వర్యలో సాయంకాలం పోలీస్ బృందాలు తనిఖీలు నిర్వహించారు.

ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ డబ్బులకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇలాంటి పత్రాలు లైసెన్సులు లేకుండా నడిపి వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది లైసెన్సులు మార్చిన నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.

తరచు పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా రవాణా శాఖ అధికారులకు లేఖ రాస్తున్నామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డు ఫాలో అవుతావని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని, అనుమతి లేకుండా డబ్బులను తరలించకూడదని పేర్కొన్నారు.